# మాయలదయ్యానివే మనసా

—అనంతీబార్

ఈజీఛేర్‌లో వెనక్కు వాలి కూర్చుంది సంధ్య. వయస్సు తెచ్చిన మార్పులలో భాగంగా, ఒకటి రెండు తెల్ల వెంట్రుకలు, తేజస్సును కోల్పోతూన్న ముఖము, నిరాశను నిక్షిప్తం చేసుకున్న విశాలమైన కళ్ళు.... ఏంతైనా అందగత్తె. మంచి వయస్సులో వున్నప్పుడు కళ్ళు మిరమిట్లు గొలిపే సౌందర్యం కలిగివుండేది. అనే భావన ఎవరికైనా వచ్చి తీరుతుంది. స్ఫురద్రూపం ఆ దేవుడు ఇచ్చిన సొత్తు.

"అమ్మగారూ" సింహాద్రి పిలుపు.

'ఏమిటీ ఆఁ ఁ బ్రాశావా' అంది సంధ్య ఈ లోకంలోనికి వస్తూ.

"మేము కూడా" అంటూ నర్సమ్మ, ముత్తయ్య రాము పలకలు సంధ్య ముందు వుంచారు.

నిన్న మొన్నటి వరకు అక్షరజ్ఞానం తెలియని, ఆ అమాయకులు తన ప్రయత్నమో, వారి ఉత్సాహమో, వారి చేతుల్లో భాష అక్షర రూపం పొందుతున్నది అనుకుంది సంధ్య.

పలకలన్నీ ఒకమారు చూసి "సరేబాగుంది రేపు ఇదే వేళకు రండి" అంది సంధ్య.

ముప్పై నలభై ఏళ్ళ మధ్య వయసుల్లో పాఠశాల విద్యార్థులమల్లే తల వూపుతూ పలకలు. పుస్తకాలు తీసుకొని వెళుతూన్న వారి వైపు చూస్తూ సంధ్య తృప్తిగా శ్వాస వదిలింది.

సైంసాయంత్రం అది. బద్ధకంగా ఉండబట్టి ఒక్క వుదుటున లేచి వొళ్ళు విరిచి, టేబిల్ పైని ఫ్లాస్కులోంచి కాఫీ కప్పులోనికి వంచుకుని సిప్‌చేస్తూ వచ్చి మళ్ళీ యధాస్థానంలో సంధ్య గతాన్ని నెమరవేయసాగింది సంధ్య మనసు. దాని పని అంతే. ఎప్పుడూ ఏదో ఒకటి ఆలోచించడం.... అందుకే దాన్ని మనస్సు అన్నారేమో! కాఫీ కప్పుక్రింద పెట్టి అలా వాలిపోయి కళ్ళు మూసుకుంది.

* * *

"నమస్తే" సంధ్య.

"నమస్తే. రండి. ప్లీజ్ సిడౌన్" మేనేజర్.

"నన్ను మీ అకౌంట్ సెక్షన్‌లో ..."

"ఐనో ఇట్. యూసీ.... మిస్ ఐమీన్ సంధ్యగారూ, కొత్తగా అప్పాయింట్‌మెంట్ పొందిన వాళ్ళను ఫస్ట్ ఆఫ్ ఆల్ ఈ సెక్షన్‌కే పోస్ట్ చేసారు. కొత్తవారికి పని నేర్పడం.... రిస్క్. ఆ రిస్క్ ఈ ఆఫీసులో నేనుమాత్రమే తీసుకుంటానని ఆఫీసర్ల విశ్వాసం.... సో" అంటూ చెప్పుకు పోతూన్న మేనేజర్‌గారి వాక్ప్రవాహానికి "సార్ ఇదిగోనండి బిల్లు" అంటూ వచ్చిన ఒక వ్యక్తి అడ్డు తగిలాడు.

"గుడ్.... ఆఁ.... మిస్ సంధ్యా.... ఈయనే మోహన్ అని.... మన సెక్షనే. ఆఁ చూడూ మోహన్. ప్లీజ్ షో హర్ సీట్ అండ్ హేండోవర్ ద ఫైల్స్" అన్నాడు మేనేజరు.

తననే ఆ పాదమస్తకం చూస్తూ నిలబడ్డ ఆ మోహన్ అనబడే వ్యక్తి. చూపుల్ని చూసి ఎందుకో కొంత ఇబ్బందిగా ఫీలయ్యింది సంధ్య.

"రండి. సంధ్యగారూ" అన్నాడు మోహన్

"నమస్తే. వస్తానండి" అని మేనేజర్ గారికి చెప్పి మోహన్‌ను ఫాలో అయ్యింది సంధ్య.

అలా మొదలయ్యింది తన ఉద్యోగపర్వం ఇరవయ్యేళ్ళ క్రితం. అప్పటికి తనకు తల్లి తండ్రిలేరు. బాబాయిగారింట్లో వుంటూ.... ఉద్యోగం దొరగ్గానే పిన్నిగారి సాధింపులు.... ఆ మాటలు.... ఇక ఉండవు. స్వతంత్రంగా, హాయిగా వుండవచ్చుననే భావాలతో తను అప్పటి మిస్ సంధ్యా.... ట్వెంటీ.

* * *

కడిగిన ముత్యంలా వచ్చేది ఆఫీసుకు సంధ్య.


ఆ బంగారు రంగు, ఆ అవయవాల పొందిక.... ఓహ్.... ఒక మహాశిల్పి చేతిలో మలచబడ్డ అప్సరూపమైన శిల్పం. ఒక భావకవి కల్పనలో ఊయల లూగిన మనోజ్ఞ దివ్యమూర్తి, ఆ విశాలమైన కళ్ళు, పొడుగైన జడ. నునుపెక్కిన బుగ్గలు, ముద్దొచ్చే ముక్కు. క్రమరీతిలో నవరత్నాలు కురిపించే పలువరస, తమాషాగా వుండే అధరాలు, అలా వాటినే చూస్తూ వుండిపోవాలనే ఒక గాఢవాంఛ.... ఎందరో యువకుల్ని సభ్యతను సైతం మరిచి కనుమరగయ్యేంత దాకా చూడనిచ్చేది.

చక్కని రూపమే కాక, నాగరికత నేర్పిన కట్టు, బొట్టు అంతర్గతమైన సంస్కారం. అందరికీ సంధ్య అంటే చెప్పలేని ముచ్చట.

ఆఫీసులో తోటి లేడీ కొలీగ్ అరుణ "ఏయ్ సంధ్యా ఏ చీరకట్టినా. ఏ బొట్టుపెట్టినా అబ్బ అజంతా శిల్పంలా. వుంటావు, నేను మగవాడినయ్యుంటే. ఎగరేసుకు పోయేవాణ్ణి" అనేది. ఒకరోజు రేఖ 'సంధ్యా ఆఫీసులో మోహన్, సలీం, క్రిష్టోఫర్ ఓహ్.... ఒక్కరేమిటి.... అందరికీ నీ ధ్యాసే సుమా.... నిజం చెప్పనా.... నీవంటే నాకు జెలసీ" అంది.

అన్నిటికీ నవ్వేది సంధ్య తన అందం. తన రూపం తనకు గర్వాన్నిచ్చేవి అలంకారం ఏ మాత్రం నిర్లక్ష్యం చేసేది కాదు.

**సంధ్యకు తెలుసు-మరో మహారు ప్రయత్నం చేసి ఎన్నో సంబంధాలను కాదని, సంధ్య నిర్లిప్తత ఏ మాత్రం అర్థంకాక చివరికి పెళ్ళి చేసుకున్న మోహన్ ఆ కృష్ణమూర్తి తనతో ఎక్కువ పరిచయం లేకపోయినా, పెళ్ళి పత్రిక పంపించాడు ఎందుకో మరి?**



ఆఫీసు స్టాఫ్‌తో ఎక్కువగా చనువుతో ప్రవర్తించక తనకంటూ ఒక స్టేటస్‌ను వుంచుకునేది సంధ్య.

* * *

ఒకరోజు మేనేజర్ అర్జెంట్ పనుందని సాయంత్రం ఆరింటివరకూ ఆపుజేశాడు.

ఆ తరువాత ఒంటరిగా తన వైపుకు వచ్చి టేబిల్ మీదకు వాలి, గారపళ్ళు బైటికి పెట్టి తన 40ఏళ్ళ వయస్సు కప్పిపుచ్చుకోడానికి శతవిధాల ప్రయత్నిస్తూ కళ్ళల్లో కళ్ళు కలుపుతూ—

"ఇవాళ సెకండ్ షోకెళ్దాం. ఏం తోస్తుంది నీకు. ఆ తర్వాత మా యింటికెళ్దాం. మా ఆవిడ ఎలాగూ పురిటికి పుట్టింటికెళ్ళింది. నో డిస్టర్బెన్స్ ఫర్ అజ్. ఒకే" అన్నాడు.

తను కనిపెడుతూనే వుంది ఈ ముసలి డొక్కు ఆకలి చూపులు ఇంత కాలం. పనున్నా లేకున్నా పిలిపించుకుని గంటల తరబడి హస్కు.... చెత్తజోకులు వేసేవాడు. కాని ఇంతదూరం వస్తాడని అనుకోలేదు.

"మేనేజర్. బీ ఇన్ యువర్ లిమిట్స్" అంటూ గద్గదిక స్వరంతో చెప్పేసి వరుగున రోడ్డుచేరి సిటీ బస్సందుకుంది సంధ్య.

మగవాడు ఏ వయస్సువాడైనా సరే పిల్లలున్నా సరే. ఏమిటీ చంచలత్వం ఛఛ తను ఎవరికీ లొంగకూడదు. హరా యామ్ ఐ మోస్ట్ బ్యూటిఫుల్ సంధ్య అంతే కాదు. బ్రేవ్ వుమన్. యస్ అనుకుంది ఆ రోజు రాత్రి.

మోహన్ ఒకరోజు సిటీ బస్సులో కనబడ్డాడు. "సంధ్యగారూ నేను చాలాకాలంగా చెప్పాలని అనుకుంటూ చెప్పలేకపోతున్న సంగతి ఒకటుంది" అంటూ మొదలు పెట్టబోయి, బస్సులోని జనం గమనిస్తూన్న సంగతి తెలుసుకొని ఆపేశాడు.

సంధ్యకు చిరాకులో కూడా కొంత నవ్వు కల్గింది. లేకపోతే ఏమిటీ వింత ప్రవర్తన బస్సులో.

బస్సు దిగిన తరువాత ఒక ఫర్లాంగు ఆఫీసు. తనతో నడుస్తూ మోహన్ "ఏమిటండీ సంధ్యగారూ.... మౌనంగా హార్రిబుల్ ఇంతకీ నా సంగతి" అంటూ నా వైపు చూశాడు.

"ఏమిటి?" అనేట్టుగా కనుబొమ్మ లెగలేసింది సంధ్య.

తలవంచుకుని గబగబ చెప్పేశాడు "మీరంటే నాకు ఎంతో.... ఎంతో ఇది.... ఐమీన్ ఇది.... అంతే. మీరు అపార్థం చేసుకోవద్దు. మీ కిష్టమయితే చెప్పండి. కాకపోతే మాత్రం

అల్లరిపాలు చేయొద్దు. మేడం....సారి సంధ్యా అబ్బే....సారి సంధ్యగారూ....మీ వాళ్ళతో మాట్లాడి మీతో సహజీవనం చేయాలని నేను ....నేను... మోహన్ తెల్సుకదా....జీతం ఆరు వందలు తెల్సుకదా. బి.ఎ. ....ఆస్తి మాత్రం తల్లితండ్రి అంతే?

ఆఫీసు దగ్గరికొచ్చేసరికి. తను ఏమీ మాట్లాడకపోవడం వల్ల మోహన్ గబ గబ ఆఫీసు మెట్లెక్కి సెక్షన్‌లోనికెళ్ళిపోయాడు.

సంధ్య ఏ మాత్రం ఇంపార్టెన్స్ ఇవ్వలేదు మోహన్ కోరికకు. అందమైన. ఉద్యోగం చేసే తన్ను కోరుకునే వాళ్ళల్లో వీడొకక్రీచర్. అంతే అనుకుంది సంధ్య.

* * *

బాబాయి వచ్చాడు చాలా రోజులకు. ఆ రోజు సెలవు పెట్టి బాబాయికి పిండి వంటలు చేసిపెట్టింది సంధ్య. కొత్తగుడ్డలు పిన్నికి. పిల్లలకు వద్దన్నా వినకుండా బాబాయికి సిల్కులాల్చీ కొని ఇచ్చింది. రాత్రి భోజనాలయిం తర్వాత.

"అమ్మాసంధ్యా, ఇప్పుడు నువ్వు హాయిగా ఉంటున్నావు నాకు ఎంతో తృప్తిగా వుందమ్మా. ఇకపోతే ఒకటే మిగిలిపోయింది నీ పెళ్ళి" అంటూంటే సంధ్య అడ్డు తగిలి.

"అబ్బే.... అప్పుడే పెళ్ళేమిటి? నోనో" అంది సంధ్య.

'అది కాదమ్మా....మీ బ్రాంచి ఆఫీసుందే మిటి విజయవాడలో....అందులో పనిజేసే.... ఆ పేరేమిటి చెప్మా....ఆ? కృష్ణమూర్తి అట. ఒకసారి నిన్ను ఆఫీసులో చూశాడేమో.... అమ్మాయి నచ్చింది. మాట్లాడి రమ్మని మధ్య వర్తిని పంపారు నా దగ్గరికి....' చెప్పుకు పోతున్నాడు బాబాయి.

కృష్ణమూర్తి....ఓహో....ఆ కళ్ళద్దాల కృష్ణమూర్తి....జ్ఞాపకం వచ్చింది సంధ్యకు....ఏదో రెఫరెన్సుకోసం తన దగ్గరికొచ్చాడు ఒక రోజు....చక్కని పెర్సనాలిటీ కాని బోడి వెధవ తన్ను సంప్రదించకనే మధ్య వర్తిత్వాలు.... తను ఎగిరి గంతేసి తన్ను పెళ్ళి జేసుకోడానికి తనేమన్నా సినీమా హీరోనా లేక రాజ కుమారుడా....

'ఏంటమ్మా....వింటున్నావా'

'బాబాయి....పడుకో..పదయ్యింది' అంటూ తను వెళ్ళి పడుకుంది.

ఏమనుకున్నాడో ఏమో సంధ్యబాబాయి. మళ్ళీ ఆ విషయం ప్రస్తావించక తెల్లవారగానే వాళ్ళూరు వెళ్ళిపోయాడు.

* * *

కాలం అనేక మార్పులను తెస్తుంది.

ఇపుడు ఆఫీసులో సంధ్య గురించి స్టాఫ్ చర్చించడం లేదు సంధ్యను మునపటిలాగా వెంబడించే కళ్ళులేవు..తోటి కొలీగ్సు అరుణ. రేఖ పెళ్ళిళ్లు చేసుకుని పిల్లల్ని కని....సాంసారికా జీవనంలోని....పాట్లు చెప్పడమే మినహా వారికి వేరే టాపిక్ లేదు.

సంధ్యకు తెలుసు. మరో మారు ప్రయత్నం చేసి ఎన్నో సంబంధాలనుకాదని, సంధ్య నిర్లిప్తత ఏ మాత్రం అర్థంకాక చివరికి పెళ్ళి చేసుకున్న మోహన్. ఆ కృష్ణమూర్తి తనతో ఎక్కువ పరిచయం లేకపోయినా. పెళ్ళి పత్రిక పంపించాడు ఎందుకో మరి.

ఇంకా ఒకరిద్దరు మొన్న మొన్నటి వరకూ తన మనస్సు తెలుసుకోవడానికి, పెళ్ళి చేసుకోవడానికి ఎన్నోపాట్లు. అన్నిటికీ సంధ్య 'నో'. కాని ఇప్పుడు ఎవరూ సంధ్య 'యస్' 'నో'ల గురించి అసలు తెలుసుకోవడమే లేదు....

టి కా క్....సం ధ్య....ప్రస్తుతం....మిస్ సంధ్యా థర్టీ.

ముప్పై దాటిన సంధ్యకు కాంతి కరువైనట్టుగా తోస్తూంది. ఒంటరితనం ఎందుకో దిగులు కలిగిస్తూంది ఈ మధ్యన. అందరి మగాళ్ళను ఒకే తాటికి కట్టివేసిన తన అభిప్రాయాల మూలంగా, తను అందగత్తెననే అహం ఏ మాత్రం తగ్గని కారణంగా తన జీవితం దిక్కులేని నావలా తయారవుతుందేమో. లేక ఇప్పటికే తయారయిందేమో. ఎందుకు ఎవరూనన్ను పట్టించుకోవడం లేదు? ఇలా సాగుతూన్నాయి ఆలోచనలు; సంధ్యతోగాని ఆమె ఆలోచనలతో గాని సంబంధం లేకుండా. యధా ప్రకారంగా గడిచి పోతూంది కాలం.

ఒకరోజు సెక్షన్‌లో కాఫీ లొచ్చాయి అందరి టేబిల్స్ మీదికి. కాస్సేపటికి ఇరవై ఏళ్ళుంటాయేమో కుర్రాడు సంధ్య దగ్గిరకువచ్చి 'నమస్తే నండి....నా పేరు కిశోర్....ఇవాళ



## అభివృద్ధి ?

దేశంలో టూరిజం అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యలగురించి ప్రభుత్వం ఒక కమీషన్‌ను నియమించింది.


ఆర్నెల్ల తర్వాత కమీషన్ రిపోర్టు ఇలా వుంది –

'టూరిజం పెరగాలంటే మంత్రివర్గాల్ని తొందరగా మారుస్తూండాలి అప్పుడు శాసన సభ్యులు మంత్రి పదవులకోసం తెగ ప్రయాణాలు చేస్తారు టూరిజం అభివృద్ధి చెందడానికిదొక మంచి మార్గం'

–పి. హెచ్ వి.ఆర్. సుబ్రహ్మణ్యం
(శ్రీకాకుళం)

దొరక లేదు !

–బచ్చలి





## దేవత!

కమల, విమల అత్తగార్లను గురించి మాట్లాడుకుంటున్నారు.

"మా అత్తగారు నిజంగా దేవత" అంది కమల.

"అలాగా.... నువు చాలా అదృష్టవంతు రాలివి. మా అత్తగారు ఇంకా మాటోసే వుంటోంది" అంది విమల.

—వి. కోమల (అమలాపురం)

ట్రైపిస్టుగా జాయిన్ అయ్యాను.... మీరు తప్పక నా కాఫీ స్వీకరించాలి' అన్నాడు.

మొట్ట మొదటిసారిగా సంధ్య తనసర్వీసులో ఇతరులు తెప్పించిన మొదటి కాఫీ ఆ రోజు తీసుకుంది. కిశోర్ చూపుల్లోని స్వచ్ఛత, మాట ల్లోని నమ్రత, సభ్యత సంధ్యకు తృప్తి నిచ్చాయి.

సంధ్య కాఫీ తాగడంవల్ల ఆశ్చర్యపోయి నట్టుంది. ప్రక్కనే కూర్చున్న మోహన్. 'ఏ మ ం డీ.... కిశోర్.... సంధ్యగారూ మీకు చుట్టాలా ఏమిటి' ? అన్నాడు.

'కాదను కుంటానండి.... అయినా వారిని కనుక్కుని చెబుతా'—కిశోర్.

సంధ్యకు నవ్వొచ్చింది.

* * *

మనసువిప్పి మాటాడేవారులేరనిఅశాంతితో పీలవతూన్న సంధ్యకు, అమాయకంగా మాట్లాడే కిశోర్ అంటే ఏ మాత్రం బిడియం లేకుండా సరదాగా మాట్లాడేది.

కిశోర్ ఆఫీసు విషయంలో తనకు తెలియ నివి సంధ్యను కనుక్కుని తెలిసికొనేవాడు.... ఊళ్ళో సంగతులన్నీ పూస గ్రుచ్చినట్లు అడి గినా, అడక్కపోయినా చెప్పేవాడు. లంచ్ బ్రేక్‌లో 'ఏమండీ.... ఏం కూర తెచ్చారు.... నాక్కాస్త పెట్టరూ' అంటూ తన బాక్సులోనికి పెట్టించుకునే వాడు.

* * *

ఆ రోజు ఆదివారం.

పత్రిక చదువుతూ కూర్చుంది సంధ్య.

పాలవాడి కేకతో, గుమ్మం దగ్గిర కొచ్చి పాలు పోయించుకుంది.

'సంధ్యగారూ..ఏమిటీ ఇక్కడేనావుంట'—కిశోర్. రోడ్‌మీద సైకిల్‌తో. సైకిల్ హేండిల్‌కు బ్యాగ్.

'రా.... కిశోర్... అవునూ మీ రెక్కడ వుండటం'

"సెవెంత్ క్రాస్‌లో.... మార్కెట్ కెళ్తుంటే సైకిల్ చైన్.... పడిపోయింది.... అంతలోనే మీరు కనపడితేనూ.'

'కూర్చో.... కాఫీ చేసి పట్టుకొస్తాను'

'అబ్బే.... వద్దండీ.... ఎ ం దు కూ ఇప్పుడదంతా'

'పరవాలేదు.... కప్పు కాఫీ తీసుకున్నంత మాత్రాన నువ్వేమీ ఋణపడ్డట్లు కాదులే' అంటూ లోపలికి దారితీసింది. కాఫీ కప్పులు తీసుకొచ్చేటప్పటికి ఏదోపత్రిక తిరగేస్తున్నాడు కిశోర్.

'ఇంద.... తీసుకో'—సంధ్య.

'థ్యాంక్సండీ'

'కిశోర్.... చక్కెర సరిపోయిందా'

'సరిపోవటమా.... ఎక్కువైందండీ'

'ఊఁ బడాయి.... అసలు చక్కెర వున్నదే ఒక స్పూను. మధ్యాహ్నం తెచ్చుకోవాలి.... ఆ స్పూనే ఎలా ఎక్కువవుతుంది' అంటూ నవ్వింది.

'అలాగా.... కాని ఇందులో తీపి ఎక్కువగా వుంది. కాకపోతే..సంధ్యగారూ మీవి అమృత హస్తాలుగామోసు' అంటూ నవ్వాడు కిశోర్

'ఇందులో సీరియల్.... తెగిన గాలిపటం చదివారా' అంటూ చదువుతూన్న పత్రిక మడిచి టీపాయ్ మీద పెట్టాడు కిశోర్.

'ఆఁ చదువుతున్నా'

'సంధ్యగారూ.... పాపం. ఆ నాయిక పాత్ర అలా మరీ ఎవరికీ కాకుండా చేస్తూ.... అబ్బే.. ట్రాజిడీ.... ఐ డిస్‌లైక్ సచ్ థింగ్స్'

'అదేమిటీ ట్రాజిడీ లేని లైఫ్ వుండదు.. మనం లైక్ చేయడానికి, డిస్‌లైక్ చేయడానికి లైఫ్ మన చేతుల్లో లేదుగా'

'సంధ్యగారూ.... యూ ఆర్ ఆఫ్ కోర్సు కరెక్ట్.... మీతో ఈ సీరియల్ మీద చాలా మాట్లాడాలి.... కాని.... చూడండి.... టైం ఏని మిది.... నే వెళ్ళిపోవాలి.... సారీ'—వస్తానండీ' అంటూ గబగబ వెళ్ళిపోయాడు కిశోర్.

* * *

డిశంబరు తొమ్మిది. సంధ్యకు ముప్పైఆరు దాటి ముప్పై ఏడు ప్రవేశించబోతూంది. ముప్పైఆరు వసంతాలు.... హుఁ.... ఏ మి టో. ఉదయాన్నే లేచి తలంటుకుని, పెద్దంచు జరీ చీర, దానికి మేచ్ అయ్యే జాకెట్ ధరించి, అద్దం ముందు కూర్చుని పౌడర్, స్నో, కాటుక, బొట్టు పూర్తి చేసుకుని లేచి నిలు చుంది. తనకు ఇప్పుడు బాగా తెలుస్తూంది. ఏ సౌందర్యాన్నయితే చూచుకొని తను మురిసి పోయిందో.... అది క్రమంగా ఎండుటెండలో వుంచిన మంచు ముక్కలా నీరయినట్లు. నీరే మిటి ఇప్పుడు ఆ నీరు కూడా ఆవిరై, మంచు సారూప్యాన్ని కోల్పోయినట్లయింది

ఉద్యోగంలో ఒక చిన్న ప్రమోషన్ మినహా.... ఇంతవరకూ మార్పంటూ ఏమీ లేదు జీవితంలో. సాంసారిక వ్యవస్థలోనికి రావి



వ్యక్తిలా మిగిలిపోయింది. ఇక తనతా అగ కాశం కూడా లేదనిపిస్తూంది చాలానిర్లక్ష్యంగా జీవితాన్ని కొనసాగించానని జీవితపు మాధు ర్యాల పట్ల ఏ మాత్రం ఆసక్తి, అభిరుచిని కన పడనీయక కేవలం తనదైన ఒక అహంలో బ్రతికానని మదిమూలల్లో ఎవరో ఘోషిస్తు న్నారు.

సంధ్య మనస్సనే నాట్యానికి మరోవైపు నుంచి ఘర్షణ. లేదు....తనలో ఇంకా శక్తి వుంది....తనలో అందం వుంది....కోరిక లున్నాయి....తన బ్రతుకులో చరమాంకం రాలేదు....ఇప్పుడేమయిందని....! మనస్సంతా ఒక గజిబిజి పజిల్‌లా, తయారైంది.


వచ్చి ఈజీఛైర్‌లో అలా కూలబడింది. ఇవ్వాళెందుకో ఆలోచనలు... ఏమిటో.... మనసు మూలల్లోంచి పైపైకి వస్తున్నాయి. తన్ను అవహేళనచేస్తూ తన మనస్సులోనే ఏదో నిగూఢశక్తి వికృతంగా నవ్వుతున్నది. దాన్ని ఎదుర్కొనే శక్తిలేదా.... లేదువుంది.... లేదు.... నువ్వు ఓడిపోయావు.... నువ్వు ఓడి పోయావు.... లేదు గెలుపు నీదే.... నీదే గెలుపు భగవాన్.... ఏమిటీ.... ఎక్కడా నిలవనీయక ఇలా ముసురుకున్నవి.

తలంటుపోసుకున్న కురులు విశాలంగా ఈజీఛైర్ వెనక విస్తరించుకున్నాయి. ఫ్యాన్ గాలికి నుదుటి ముంగురులు నాట్యం చేస్తు న్నాయి. అరమోడ్పుకళ్ళతో అలా వుండిపో యింది సంధ్య. పై ఎద జారిపోయింది.... చూసుకోలేదు. చీర పైటచెంగు నేలపై జీరాడు తున్నది. తలుపులు తెరిచే వున్నాయి. అపుడే వచ్చిన కిశోర్ చకితుడయ్యాడు. దగ్గిరగా వచ్చి 'సంధ్యగారూ' అంటూ పిలిచాడు ఊహ ల్లోనో, ధ్యానంలో మునిగిపోయిన భావరాగి ణిలా వుండిపోయింది. కిశోర్ మరీదగ్గరకి పోవ డానికి సంశయించాడు. ఈసారి బిగ్గరగా 'సంధ్యగారూ' అంటూ పిలిచాడు.

విశాలమైన ఆ కళ్ళు ఒక్కమారు విచ్చుకు న్నాయి....నల్లని ఆ కనురెప్పలు నిశ్చలంగా వున్నాయి. ఆకళ్ళలో ఎర్రజీరలు....మత్తుగా.... లేచి నిలుచుంది సంధ్య.... ఒక అడుగు ముందుకు వేసింది మంత్రముగ్ధలా....

'ఏమిటి సంధ్యగా'... అనబోతున్నకిశోర్‌ను గాఢంగా పెనవేసుకుని మొహానికి మొహం రాస్తూ.... ఒక రసవత్తరమైన భావోద్రేకదశలో 'అక్కా' అన్న కిశోర్ పిలుపు.... కాదు.... కేక....సంధ్యను నిలువునా కూల్చివేసింది మత్తు దిగిపోయింది.... దూరం జరిగింది.... పశ్చాత్తాపం .. తప్పు.... తప్పు.... తను చేసింది చాలా తప్పు. ఏమిటీబలహీనత.... భగవాన్.... పాపం.... అమాయకుడైన కిశోర్‌ను తన్ని 'అక్కా' అని పిలిచిన తమ్ముడు.... కళ్ళు నీళ్లు కమ్మాయి. నుదురు స్వేదంతో తడిసిపో యింది. ఒక్కక్షణం అక్కడ వుండలేక.... తన ముఖం ఆ పసివాడికి చూపలేక.... ఒక్క పరుగున బెడ్‌రూంలోనికెళ్ళి మంచంమీద పడి పోయింది. 'కిశోర్ నన్ను క్షమించు.... నేను నీ ముఖం చూడలేను.... పాపిని బాబూ.... పాపిని.... వెళ్ళిపో .. వెళ్ళిపో కిశోర్ నాకు కనిపించకు'– అరిచింది సంధ్య.

బాధ -ఎస్. రవిశంకర్






బంధం

ప్రేమారావు. ప్రేమకుమారి గాఢంగా ప్రేమించేసుకున్నారు. ఇద్దరూ ప్రేమానంద స్వాములవారి దగ్గరకు వెళ్ళారు

"ప్రేమ ఫలించే స్వామీ ఆశీర్వదించండి" అని నమస్కరించారు.

"శీఘ్రమే పెళ్ళి అనే పంజరంలో బంధింపబడుదురుగాక!" గంభీరంగా ఆశీర్వదించారు స్వాములవారు.

–బి. శ్రీదేవి (భీమవరపుకోట)

మిస్ సంధ్య.... సంధ్యమ్మగారుగామారింది.

చచ్చిపోదామనిపించింది సంధ్యకు.

చావలేదు.

బ్రతుకుతూనే వుంది ఎదుగు బొదుగూలేక.

బ్రతుకులో తృప్తిలేదు.

ఒక రోజు అనిపించింది.... ఇంటిచుట్టూ కూలినాలి చేసుకు బ్రతికే మనుషులు, అనేక కారణాలవల్ల నిరక్షరాస్యులుగా వుండిపోయారు. వారికి నాలుగుముక్కలు చెప్పాలని.... తద్వారా తన శేషజీవితం కొనసాగించాలని.... బ్రతికి నందుకు ఒక మంచికార్యం చేశానన్న తృప్తి తనకు మిగులుతుందని భావించింది తను. ఆ అమాయకుల ప్రేమానురాగాలను, వారి సాను భూతిని పొందితే చాలు అనుకుంది మిస్ సంధ్యా.... ఫార్టీ.

* * *

వాలు కుర్చీలోంచి లేచింది సంధ్య టైం చూచింది. రాత్రి 9 గం. అంటే మూడు గంటలు తను అలానే గతం నెమరేసిందన్న మాట. హుఁ ఇరవై ఏళ్ళ స్వతంత్ర జీవనం మూడుగంటల్లో పరామర్శించి చివరికి నిట్టూర్చు మినహా ఏముంది.... కాని తను ఇంకా ఎందుకు మిగిలింది.... ఒక ఆశయం అంటూ ఒకటి తనకుతానుగా నిర్ణయించుకుంది కనుకనేమో.

ఎక్కణ్ణుంచో రికార్డు పాట.... ముల్లు ఒకే చోట తిరుగుతున్నదేమో....

'మాయల దయ్యానివే మనసా
మాయల దయ్యానివే ....'